





తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి : 04 సంచిక : 538 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార 01- ఏప్రిల్ , 2025 పేజీలు : 16 వెల రూ.6/




# ఉపాధి కూలీలకు ఊరట

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వలసల నివారణకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఊరట కలిగింది. కూలీలకు 7 రూపాయలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం రూ.300 ఉన్న కూలి రూ.307కు పెరిగింది. దీంతో మూడేళ్లుగా సమ్మర్ అలవెన్స్‌లకు దూరమైన కూలీలకు ఉపశమనం కలగనుంది. ఈ పెరుగుదల ఏప్రిల్ 1మంగళవారం నుంచి అమల్లోకి రానుంది. ఉపాధిహామీ పథకం ప్రారంభంలో రోజుకు రూ.87.50 కూలి చెల్లించేవారు. క్రమక్రమంగా కూలి పెంచుతూ వచ్చారు. 2022లో రూ.12, 2023లో రూ.15 పెంచి రూ272 ఇచ్చారు. 2024లో రూ.28 పెంచి రూ.300 చేశారు. ప్రస్తుతం రూ.7 పెంచి రూ.307కు చేరుకుంది. దీంతోపాటు పనుల కల్పనలోనూ గ్రామీణ ప్రాంతాల్లోనే కల్పించే దిశగా లేబర్ బడ్జెట్‌లను కూడా రూపొందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 98,122 జాబ్ కార్డులు ఉండగా, 1,99,674 మంది కూలీలు ఉన్నారు. ఎస్సీలు 52,701, ఎస్టీలు 13,385, ఇతరులు 1,31,588 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 1,01,264 మంది ఉన్నారు. జిల్లాలో ఉపాధి పొందుతున్న వారిలో 64,598 జాబ్ కార్డుల్లో 1,01,474 మంది ఉన్నారు. వీరిలో మహిళలు 59,914 మంది ఉన్నారు. ఎస్సీలు 25,976 మంది, ఎస్టీలు 10,191 మంది ఉపాధి పొందుతున్న వారు ఉన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడగింపు డిప్యూటీ సీఎం భట్టి


హైదరాబాద్ : రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు.



## మతసామరస్యానికి ప్రతీక నల్లగొండ

- మంత్రి కోమటిరెడ్డి
-లతీఫ్ సాబ్ దర్గాకు రూ.100 కోట్లతో ఘాట్ రోడ్డు
-రంజాన్ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,, : నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.



## ఈ మూడు నెలలూ మంటలే!

-పెరగనున్న పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు
-సాధారణం కంటే అధికంగా వడగాడ్పులు
-అనేకచోట్ల 45 డిగ్రీలు, కొన్నిచోట్ల అంతకు
-మించి.. హీట్‌వేవ్ జోన్‌లో ఏపీ, తెలంగాణ
-వేసవి ఉపశమన ప్రణాళికలు అవసరం
-ప్రజలను అప్రమత్తం చేయాలి: ఐఎండీ
-రాష్ట్రంలో నేడు, రేపు వర్ష సూచన

## సన్ రైజర్స్ కు హెచ్ సి ఎ వేధింపులు విచారణకు రేవంత్ ఆదేశం

హైదరాబాద్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ ఆర్ హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై సీరియస్ అయ్యారు.

# సర్కారీ స్పెషాలిటీ

-రాజధానిలో 3 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు
-సనత్‌నగర్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్
-ఎల్బీనగర్‌లో న్యూరాలజీ, న్యూరోసైన్స్
-అల్వాల్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ స్పెషాలిటీ
-ఒక్కో టిమ్స్‌నూ ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా
-తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
-జూన్‌నాటికి అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్
-మిగిలిన రెండూ ఈ ఏడాది చివరినాటికి



హైదరాబాద్, మార్చి 31 : ఇప్పటిదాకా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైనవన్నీ కూడా జనరల్ ఆస్పత్రులే. చాలా తక్కువగా స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. క్యాన్సర్ రోగులకు ఎంఎన్‌జే, చిన్నారుల కోసం నీలోఫర్, మానసిక రోగుల కోసం మెంటల్ ఆస్పత్రి, క్షయ రోగులకు టీబీ ఆస్పత్రి వంటివే ఉన్నాయి.

## వేగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు

అమ్రాబాద్ / ఎస్ఎల్‌బీసీ టన్నెల్, : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఆరుగురు ఆచూకీ కోసం నిరంతరం సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సోమవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు.



## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.



# సర్కారీ స్పెషాలిటీ

**-రాజధానిలో 3 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు**

**-సనత్‌నగర్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్**

**-ఎల్బీనగర్‌లో న్యూరాలజీ, న్యూరోసైన్స్**

**-అల్వాల్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ స్పెషాలిటీ**

**-ఒక్కో టిమ్స్‌నూ ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా**

**-తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**-జూన్‌నాటికి అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్**

**-మిగిలిన రెండూ ఈ ఏడాది చివరినాటికి**

హైదరాబాద్, మార్చి 31 : ఇప్పటిదాకా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైనవన్నీ కూడా జనరల్ ఆస్పత్రులే. చాలా తక్కువగా స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. క్యాన్సర్ రోగులకు ఎంఎన్‌జే, చిన్నారుల కోసం నీలోఫర్, మానసిక రోగుల కోసం మెంటల్ ఆస్పత్రి, క్షయ రోగులకు టీబీ ఆస్పత్రి వంటివే ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు పెద్దగా లేవనే చెప్పాలి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్మిస్తున్న టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులను మూడు స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టిమ్స్‌ను ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దబోతున్నారు. సనత్‌నగర్ టిమ్స్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్, అల్వాల్ టిమ్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎల్బీనగర్ టిమ్స్‌ను న్యూరాలజీ, న్యూరోసైన్స్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇప్పటికే ఉన్న గాంధీ, ఉస్మానియాలను జనరల్ ఆస్పత్రులుగా కొనసాగించనున్నారు. ఆ రెండు ఆస్పత్రుల్లో ఉన్న కార్డియాక్, గ్యాస్ట్రో,



న్యూరాలజీ విభాగాలను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు తరలించనున్నారు. ఆ మూడు.. మూడు రకాల స్పెషాలిటీలుగా మారబోతున్న నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ విభాగం వైద్యులను అక్కడికి పంపనున్నట్లు ఉన్నతా?ధికారులు తెలిపారు. అలాగే కుత్బుల్లాపూర్ వైద్య కళాశాలకు అనుబంధ ఆస్పత్రిగా అల్వాల్ టిమ్స్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆ వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి కొనసాగుతోంది. అల్వాల్ టిమ్స్ అందుబాటులోకి రాగానే కుత్బుల్లాపూర్ వైద్యకళాశాల బోధనాస్పత్రిగా మారనుంది. ఇక మహేశ్వరం వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిగా ఎల్బీనగర్ టిమ్స్ కొనసాగనుంది. ప్రస్తుతం వనస్థలిపురం ప్రాంతీయ ఆస్పత్రినే దాని అనుబంధ ఆస్పత్రిగా చూపుతున్నారు. ఎల్బీనగర్ టిమ్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత దాన్నే మహేశ్వరం బోధనాస్పత్రిగా చూపనున్నారు. ఈ రెండు బోధనాస్పత్రులకు నర్సింగ్ సిబ్బంది కొరత ఉండదని, కొత్తగా నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉండబోదని వైద్యవిద్య అధికారులు చెబుతున్నారు. ఎందుకంటే వీటికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో చోట 60 సీట్లతో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఉంటుంది. దాంతో ఒక్కో బోధనాస్పత్రిలో 240 మంది నర్సులు అందుబాటులో ఉంటారని ఉన్నతా??ధికారులు వెల్లడించారు.

### మానవ వనరులకు ప్రతిపాదనలు

మూడు టిమ్స్‌లను ఒక్కో దాంట్లో వెయ్యి పడకలతో నిర్మిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా వైద్య సేవలు అందించాల్సిన నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా స్పెషలిస్టు వైద్యులను నియమించుకోవాల్సివుంటుంది. ఆమేరకు ఒక్కోచోట అదనంగా ఎంతమంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది అవసరమవుతారో ఇప్పటికే వైద్యవిద్య సంచాలకులు లెక్కలు వేశారు.

# వేగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు

అమ్రాబాద్ / ఎస్ఎల్‌బీసీ టన్నెల్, : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఆరుగురు ఆచూకీ కోసం నిరంతరం సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సోమవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

### సమన్వయంలో సహాయక చర్యలు

సమీక్ష సమావేశంలో శివశంకర్ లోతేటి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తుందని ,ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తున్నరని వివరించారు. సహాయక బృందాలు, నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

### సొరంగంలో మట్టిని తొలగిస్తున్న రెస్క్యూ టీమ్

ప్రస్తుతం టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ ను 13630 మీటర్ల నుండి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు శివశంకర్ తెలిపారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్య లో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమని, వారి యొక్క స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ మూడు నెలలూ మంటలే!

**-పెరగనున్న పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు**

**-సాధారణం కంటే అధికంగా వడగాడ్పులు**

**-అనేకచోట్ల 45 డిగ్రీలు, కొన్నిచోట్ల అంతకు**

**-మించి.. హీట్‌వేవ్ జోన్‌లో ఏపీ, తెలంగాణ**

**-వేసవి ఉపశమన ప్రణాళికలు అవసరం**

**-ప్రజలను అప్రమత్తం చేయాలి: ఐఎండీ**

**-రాష్ట్రంలో నేడు, రేపు వర్ష సూచన**

విశాఖపట్నం, మార్చి 31 : ఇప్పటికే రెండు నెలల నుంచి ఎండలు, వడగాడ్పులకు దేశంలో అనేక ప్రాంతాలు అట్టుడికిపోతున్నాయి. ఇక రానున్న మూడు నెలల్లో కూడా ఎండ తీవ్రత, వడగాడ్పులు అంతకుమించి ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి నమోదుకానున్నట్లు పేర్కొంది. ముఖ్యంగా హీట్‌వేవ్ జోన్‌లో ఉన్న దేశంలోని అనేక రాష్ట్రాలు ఈ వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడతాయన్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ వేసవి నుంచి గట్టెక్కడానికి కేంద్ర, రాష్ట్రాల పరిధిలోని విపత్తుల నిర్వహణ సంస్థలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని భారత వాతావరణ శాఖ తొలిసారిగా సూచనలు చేసింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల వేసవి సీజన్‌కు సంబంధించి సోమవారం భారత వాతావరణ శాఖ బులెటిన్ విడుదల చేసింది. మూడు నెలల సీజన్‌లో దక్షిణ భారతంలో పడమర ప్రాంతాలు, తూర్పు భారతం, దానికి ఆనుకుని మధ్య భారతంలో కొన్ని ప్రాంతాలు తప్ప.. దేశంలోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఉత్తర, మధ్య, తూర్పు భారతం, దానికి ఆనుకుని దక్షిణాది



రాష్ట్రాల్లో వడగాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, బిహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీసగఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడుల్లోని ఉత్తర ప్రాంతంలో సగటు కంటే ఎక్కువగా వడగాడ్పులు వీస్తాయి. సాధారణంగా ఈ సీజన్‌లో నెలకు ఐదు నుంచి ఆరు రోజులు వడగాడ్పులు/తీవ్ర వడగాడ్పులు వీస్తాయి.

అటువంటిది ఈ ఏడాది ఈ మూడు నెలల సీజన్‌లో ఐదు నుంచి ఎనిమిది రోజులు గాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఏప్రిల్ వరకు చూస్తే పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇంకా వడగాడ్పులు తీవ్రంగా ఉండడంతో పాటు సాధారణం కంటే ఎక్కువ రోజులు కొనసాగుతాయి. ఏప్రిల్‌లో దక్షిణ, పడమర, తూర్పు భారతంలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువగా, దేశంలోని మిగతా ప్రాంతాల్లో తక్కువగా వర్షపాతం నమోదుకానుంది. ఏప్రిల్‌లో దేశంలో 39.2 మి.మీ. వర్షపాతం నమోదుకావాలి. గడచిన రెండు నెలల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షం జాడ లేకపోడంతో నేల పొడిగా మారిందని, దాంతో ఎండలు, గాడ్పులు పెరిగాయని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

# ఉపాధి కూలీలకు ఊరట

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వలసల నివారణకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఊరట కలిగింది. కూలీలకు 7 రూపాయలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం రూ.300 ఉన్న కూలి రూ.307కు పెరిగింది. దీంతో మూడేళ్లుగా సమ్మర్ అలవెన్స్‌లకు దూరమైన కూలీలకు ఉపశమనం కలగనుంది. ఈ పెరుగుదల ఏప్రిల్ 1మంగళవారం నుంచి అమల్లోకి రానుంది. ఉపాధిహామీ పథకం ప్రారంభంలో రోజుకు రూ.87.50 కూలి చెల్లించేవారు. క్రమక్రమంగా కూలి పెంచుతూ వచ్చారు. 2022లో రూ.12, 2023లో రూ.15 పెంచి రూ272 ఇచ్చారు. 2024లో రూ.28 పెంచి రూ.300 చేశారు. ప్రస్తుతం రూ.7 పెంచి రూ.307కు చేరుకుంది. దీంతోపాటు పనుల కల్పనలోనూ గ్రామీణ ప్రాంతాల్లోనే కల్పించే దిశగా లేబర్ బడ్జెట్‌లను కూడా రూపొందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 98,122 జాబ్ కార్డులు ఉండగా, 1,99,674 మంది కూలీలు ఉన్నారు. ఎస్సీలు 52,701, ఎస్టీలు 13,385, ఇతరులు 1,31,588 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 1,01,264 మంది ఉన్నారు. జిల్లాలో ఉపాధి పొందుతున్న వారిలో 64,598 జాబ్ కార్డుల్లో 1,01,474 మంది ఉన్నారు. వీరిలో మహిళలు 59,914 మంది ఉన్నారు. ఎస్సీలు 25,976 మంది, ఎస్టీలు 10,191 మంది ఉపాధి పొందుతున్న వారు ఉన్నారు.

### రూ.80.26 కోట్లు.. 26.75 లక్షల పనిదినాలతో బడ్జెట్..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపాధిహామీ పథకంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఉపాధిహామీ పథకంలో కూలీలకు పనిదినాలు కల్పించడానికి రూ.80.26 కోట్ల అంచనా బడ్జెట్‌తో 26.75లక్షల పనిదినాలు లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 255 గ్రామాల్లో సభలు నిర్వహించి పనులను గుర్తించారు. గ్రామాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు లబ్ధిచేకూరే విధంగా 60 శాతానికి తగ్గకుండా మండల స్థాయిలో వ్యవసాయ సంబంధిత పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. లేబర్ బడ్జెట్ పనిదినాల్లో బోయినపల్లి మండలంలో 1,40,710 పనిదినాలు లక్ష్యంగా పెట్టుకోగా, చందుర్తిలో 2,44,424, ఇల్లంతకుంటలో 2,63,735, గంభీరావుపేటలో 3,66,733, కోనరావుపేటలో 3,02,552, ముస్తాబాద్‌లో 2,51,286, రుద్రంగిలో 69,347, తంగళ్లపల్లిలో 3,34,000, వీర్నపల్లిలో 2,35,000, వేములవాడలో 45,200, వేములవాడ రూరల్‌లో 1,46,730, ఎల్లారెడ్డిపేటలో 2,75,666 పనిదినాలను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈఏడాది ఏప్రిల్ మాసంలో 4,36,477 పనిదినాలు కల్పించాలని నిర్ణయించారు. మే నెల వరకు 8,65,202 పనిదినాలు, జూన్ వరకు 11,19,603 పనిదినాలు, జూలై వరకు 12,31,258 పనిదినాలు, ఆగస్టు వరకు 13,37,300 పనిదినాలు, సెప్టెంబరు వరకు 14,43,862 పనిదినాలు, అక్టోబరు వరకు 15,58,084 పనిదినాలు, నవంబరు వరకు 16,92,632 పనిదినాలు, డిసెంబరు వరకు 18,42,542 పనిదినాలు, 2026 సంవత్సరంలో జనవరి వరకు 20,25,122 పనిదినాలు, ఫిబ్రవరి వరకు 23,08,391 పనిదినాలు, మార్చి వరకు పూర్తిగా 26,75,383 పనిదినాల లక్ష్యాన్ని పూర్తిచేసే విధంగా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారు.

### మూడేళ్లుగా వేసవి భత్యం దూరం..

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 98,122 జాబ్‌కార్డులు ఉండగా, 1.99 లక్షల మంది కూలీలు నమోదై ఉన్నారు. ఇందులో 64,598 జాబ్ కార్డుల ద్వారా మాత్రమే నిత్యం పనిచేస్తున్నారు. గతంలో వేసవి సమయంలో సమ్మర్ అలవెన్స్‌లు అందించే వారు. ఐదు నెలల పాటు వేసవి దృష్ట్యా అందించే వేసవిభత్యం మూడేళ్లుగా అందించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పనులపై అజామాయిషీ చేస్తూ సాఫ్ట్‌వేర్‌ను మార్చారు. 2022 వరకు దేశమంతా ఒకే విధానంతో ఉండేది. ఆ సమయంలో వేసవి అలవెన్స్ కింద ఫిబ్రవరిలో 20 శాతం, మార్చిలో 25 శాతం ఏప్రిల్, మేలో 30 శాతం, జూన్‌లో 20 శాతం అందించేవారు.

## రాజీవ్ యువ వికాసం పథకం

## గడువు పొడగింపు డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్ : రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు.దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ్ల్యుఎస్ అన్ని వర్గాల గురించి ఆలోచించి మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇది అన్నారు.గతంలో మంజూరీ అయినా చివరి వరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. ధరఖాస్తుధారులు ఎంపీడీఓ కార్యాలయాలు, మునిసిపాలిటీలో నేరుగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పథకానికి సంబంధించిన ప్రగతి సమాచారం అందించి వారి నుంచి సలహాలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యేలకు పథకానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## సన్ రైజర్స్ కు హెచ్ సి ఎ వేధింపులు .

## విచారణకు రేవంత్ ఆదేశం

హైదరాబాద్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ ఆర్ హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై సీరియస్ అయ్యారు. ఈ అంశంపై ఇప్పటికే వివరాలు సేకరించిన సీఎం . దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డిజి కొత్తకోటను ప్రభుత్వం కోరింది. దర్యాప్తు తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు.

ఇదిలా ఉండగా.. 'పన్నెండేళ్లుగా హెచ్‌సీఏ తో కలిసి పనిచేస్తున్నాం.. కానీ, గత రెండు సీజన్ల నుంచి తమకు చాలా వేధింపులు ఎదురవుతున్నాయి. ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరిగే సమయంలో హెచ్‌సీఏకు 10శాతం (3900) కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నాం.. 50సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా ఇస్తున్నాం. కానీ, ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమే అని పేర్కొంటూ, అదనంగా మరో బాక్స్‌లో 20 టికెట్లు కేటాయించాలని అడిగారు. దీనిపై తర్వాత మాట్లాడుకుందామని చెప్పినా వినడం లేదు. టికెట్లు ఇస్తేగానీ బాక్స్‌లు తెరవమంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించడం మా వల్ల కాదు.. హైదరాబాద్ నుంచి వెళ్లిపోతాం' అంటూ ఇటీవల సన్ రైజర్స్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ లేఖ విడుదల చేశారు. తాజాగా దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం నాడు నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించింది.

### అరెంజ్ అలెర్ట్

నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు పడే ఛాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

## మతసామరస్యానికి ప్రతీక నల్లగొండ.. మంత్రి కోమటిరెడ్డి

**-లతీఫ్ సాబ్ దర్గాకు రూ.100 కోట్లతో ఘాట్ రోడ్డు**

**-రంజాన్ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ,, : నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ ప్రార్థనలు జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ%ॉ% జిల్లాలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివన్నారు. హిందూ, ముస్లింలు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

### దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి 25 ఏళ్లుగా కృషి

%నల్గొండ పట్టణంలోని దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి తాను గత 25సంవత్సరాల నుండి కృషి చేస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఇటీవల నల్గొండలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40, 50వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు, ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని, పెద్దవారు, ముసలివారు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు 100 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని తెలిపారు.

టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, రూ.500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు




## -రైతులకు సన్మానం

అక్షర విజేత ఖమ్మం:

శ్రీ విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలు కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. స్వర్ణ భారతి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో రాజశేఖర్ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాము దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో వ్యవసాయ%శీ% చేస్తున్న మానుకొండ రాధాకిషోర్, సామినేని హరిప్రసాద్, నెల్లూరి శేషగిరి, మంకేన రామకృష్ణ, పైడిపల్లి దశరథ్, తుమ్మల రాణా ప్రతాప్, ఏపూరి వెంకటేశ్వరరావు, సంక్రాంత్రి ప్రసాద్, మహిళా రైతు స్వాతి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలైన టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, తానా మాజీ అధ్యక్షులు తాళ్ళూరి జయశేఖర్, గరికపాటి వెంకటేశ్వరావు, మందడపు సుధాకర్, నెల్లూరి చంద్రయ్య, బెల్లం మధు లను సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమ్మ సంఘ ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూప రాణి, పోతినేని భూమేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్ లైన్ ఆధ్వర్యంలో కులాంతర,ప్రేమ వివాహం






అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం నగర%శీ% రంగనాయకులు గుట్టకు చెందిన జీ నరేష్,ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ఈ మానసా లు రెండు సంవత్సరాలుగా ఒకరికి ఒకరు ప్రేమించుకుని వారి ప్రేమ విషయాన్ని ఇరువురి కుటుంబ సభ్యులకు ఆరు నెలల క్రితం తెలియజేశారు. కుటుంబాల ఆమోదం కోసం ఆరు నెలలుగా వెయిట్ చేసిన కుటుంబాలు నిరాకరించంతో ప్రేమ జంట మాస్ లైన్ పార్టీ పెద్దలను ఆశ్రయించారు మాస్ లైన్ పార్టీ వారు మానస రమేష్ తల్లిదండ్రులను బంధుమిత్రులను పిలిపించి వారితో మాట్లాడి తల్లిదండ్రుల సమక్షంలో దండల మార్పించి వివాహాన్ని నిర్వహించారు పిల్లలిద్దరి ప్రేమను అర్థం చేసుకోవాలని వారి భవిష్యత్తుకు ఇరువురు కుటుంబాలు అండగా ఉండాలని మాసలైన్ పార్టీ పెద్దలు వారి కుటుంబాలకు సూచించారు. దాంతో వారి తల్లిదండ్రులు అంగీకరించటంతో పార్టీ ఆఫీసులోనే దండలు మార్చి వివాహాన్ని కార్యక్రమాన్ని పూర్తిచేసి చేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్ మాట్లాడుతూ వివాహాలు కట్న కానుక లు ఆస్తి అంతస్తుల మధ్య జరగకూడదని రెండు హృదయాల పట్ల, ఒకరినొకరు అర్థం చేసుకుని అన్యోన్యంగా సమబావలతో కలిసిమెలిసి మెలగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. పూలే అంబేద్కర్ చెప్పినట్లు కులాంతర వివాహాలతోనే కుల పట్టింపులు కొంత సడిలే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రేమించటం అంటే ఆనందించడం కాదని ప్రేమించడం అంటే బాధ్యతగా వ్యవహరించమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బాధ్యతలేని ప్రేమల వల్ల ప్రేమికుల భవిష్యత్తు నాశనం అవుతుందని.కుటుంబాలకు మానసిక శోభ మిగులుతుందని,బాధ్యతగల ప్రేమని తల్లిదండ్రులు సంఘం పెద్దలు అర్థం చేసుకుంటారని ఈ సందర్భంగా ఆయన అభిలాసించారు. నూతన వధువు వరులు ఇరువురు సమభావనతో అన్యోన్యంగా ఒకరు ఒకరు అర్థం చేసుకుని కష్టనష్టాలలో ఒకరికి ఒకరు తోడుండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రగశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాట్లాడుతూ పురుషాధికత భావాజాలం నుండి బయటపడి మహిళను సమాన హక్కులతో గౌరవించినాడు కుటుంబంలో నిజమైన ప్రేమ వెల్లువేరుస్తుందని మీ కుటుంబాల్లో ఎదురయ్య అన్ని రకాల కష్టానష్టాలకు మహిళా సంఘం అండగా ఉంటుందని భరోసాయి ఇచ్చారు.నూతన జంటకు తల్లిదండ్రులు బంధువులు స్నేహితులు ప్రజాసంఘాల బాధ్యులు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో %శ్రీ% జిల్లా నాయకుడు వెంకటేష్ పిడిఎఫ్యూ జిల్లా కార్యదర్శి వి వెంకటేష్ డివిజన్ అధ్యక్షులు పృద్వి టౌన్ కార్యదర్శి యశ్వంత్ రాజు శ్రీను కుమార్ పెళ్లి కుమారుడు అమ్మానాన్న అన్న వదిన, పెళ్లి కుమార్తె అమ్మానాన్న తమ్ముడు మేనత్త మేనమామలు పాల్గొని వారిని దీవించారు. అనంతరం నూతన వధూవరులు మాస్ లైన్ పార్టీకి అండగా ఉన్న పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు బాధ్యతతో మా జీవితాన్ని గడుపుతామని హామీ ఇచ్చారు.

# ఉగాది పురస్కారాలు నంది అవార్డ్ 2025 అందుకున్న కొర్ర కిషన్ నాయక్.

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ వారు సత్కారం.సహకార

చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించి పరిపాలన వ్యవహారాలలో గోప్యాతను నివారించే ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు చట్టం, సమాచారాన్ని ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అయితే సమాచారాన్ని పొందడం కూడా పౌరుల యొక్క హక్కు అని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కొత్త తండా కు చెందిన కొర్ర కిషన్ నాయక్ కు శనివారం నాడు హైదరాబాదు నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కు 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ ఉగాది పురస్కారాలు అవార్డు 2025 ను సొసైటీ ఫౌండర్ చైర్మన్ సినిమా యాక్టర్ల చేతులు మీదుగా నంది అవార్డును అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ పరిరక్షణ కోసం సమాజంలోని సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉండాలన్న ఆకాంక్షతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల కోసం ప్రశ్నిస్తూ ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ప్రజల కోసమే పని చేయాలని ప్రజల కోసమే చట్టాలు రూపొందించబడ్డాయని అని ప్రజల కోసమే తాను పనిచేస్తున్నాన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పై 10 సంవత్సరాలుగా అవగాహనా కలిపిస్తూ,సోషల్ వర్కర్గా పనిచేస్తూ నవశకానికి నాంది పలుకుతూ సరికొత్త ఆలోచనలతో ప్రజల సమస్యల పరిష్కారానికై పాటుపడుతూ కులమతాలకు అతీతంగా రాజు బీద తేడా చూపక నిజాన్ని నిగ్గు తేల్చడానికి ముందుకెళు




న్నామని అని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారితనంగా పారదర్శకంగా ఉండాలని పార్లమెంటు ద్వారా సమాచార చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రజాస్వామ్య భారతదేశంలో సమాచారం తెలుసుకునే హక్కు సామాన్యుని రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిగణిస్తున్న సందర్భంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఈ అవార్డు స్ఫూర్తితోనే మరింత ముందుకెళ్తూ ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు.

# రంజాన్ పండుగ వేడుకలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంజాన్ పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్న ఈద్గా దగ్గరకు వెళ్లి హాలయి, బాలయి తీసుకుంటూ రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు సంప్రదాయ దుస్తులతో సన్మానించారు, సిర్ కుర్మ సేవించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు జెనిగే వెంకటేష్ యాదవ్, పంది రమేష్, మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకుడు మాధగోనిజంగయ్య గౌడ్, ముస్లిం సోదరులు జిలానీ, సలాం, జానీ, ఖలీల్, సద్దాం, బురన్, గప్పర్, అమీర్, పాషా, హాజిమ్, సజీన్, చాన్ను తదితరులు పాల్గొన్నారు.



# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



తాటిచెట్టు పై నుంచి పడి గీతకార్మికుడు మృతి చెందిన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన పాశం బుచ్చయ్య గౌడ్ 65 సంవత్సరాలు రోజు మాదిరిగా కల్లు తీసేందుకు సోమవారం ఉదయం తాటిచెట్టు పైకి ఎక్కి, ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుతున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

# ఇబ్రహీంపట్నంలో పోలీసుల గస్తీ నిర్వహణ.

## -పాదయాత్రగా వెళ్లి సందర్శించిన ఎసిపి కె.పి.వి రాజు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కాలనీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు పాదయాత్రగా వెళ్లి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎసిపి కె.పి.వి రాజు మాట్లాడుతూ ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పండుగలు వరుసగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవార్డుచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగానే ఈ పాదయాత్ర గా వెళ్లి ఇబ్రహీంపట్నం పలు కాలనీలలో సందర్శించడం జరిగింది అన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐ జగదీష్ రెడ్డి, ఎస్సైలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు



అక్షర విజేత/పరకాల ప్రతినిధి

పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో పరకాల పట్టణ కేంద్ర సమీపంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఈ నెల 4వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు

# రంజాన్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు షేక్. మైబు పాషా ఇంటి వద్ద రంజాన్ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారు ఇచ్చిన విందును ఆరగించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు,కోత్తపల్లి సుబ్బయ్య,షేక్ బోదుల్,షేక్ మహాబూబ్ పాషా,షేక్ నాగుల్ పాషా,సైదా,లాల్ పాషా,నాగుల్,అక్బర్, జావిద్,భూచక్రవర్తి,నవీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు..

# రంజాన్ పర్వదిన సందర్భంగా ఆసిఫ్ పాషా ఇంటికి పండుగ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ.

అక్షర విజేత కూసుమంచి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రం నందు రంజాన్ పర్వదిన సందర్భంగా బిఆర్ఎస్ మండలం ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా ఇంట్లో వేడుకలకు హాజరైన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజకవర్గస్థాయి నాయకులు కూసుమంచి మండల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మాజీ సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు






# వేంసూరు మండలం కల్లూరు గూడెంలో నూతన ఆయిల్ ఫామ్ కర్మాగారానికి శంకుస్థాపన చేసిన తుమ్మల








**-జూన్ నెలలో గోదావరి జలాలతో సాగు ప్రారంభించేలా చర్యలు.**
**-ఆగస్టు 15 నాటికి జాతీయ రహదారి పనులు పూర్తి.**
**-లాభసాటి పంట ఆయిల్ పామ్ వైపు రైతులు దృష్టి సారించాలి.**
**-ఆయిల్ పామ్ పంటకు మద్దతు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి.**

అక్షర విజేత ఖమ్మం :

వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లా రైతులు జూన్ నెలలో గోదావరి జలాలతో సాగు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం వేంసూరు మండలం కల్లూరుగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టి.జి. ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిలతో కలిసి నూతన ఆయిల్ పామ్ కర్మాగార పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి పనికి ఆటంకాలు ఎదురవుతాయని, ఆయిల్ ఫెడ్ నుంచి ఇచ్చే ఏ మొక్కలు కూడా కల్తీవి లేవని, నర్సరీ దశలోనే కల్తీ మొక్కలు కనిపెట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సత్తుపల్లిలో అభివృద్ధి పనులు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టడం జరుగుతుందని అన్నారు. వేంసూరు మండలంలో రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో గతంలో ఎన్టిఆర్ కాలువ పూర్తి చేశామని అన్నారు. రాజీవ్ లింక్ కాలువ పూర్తి చేసి వైరా నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అందించామని అన్నారు.జూన్ నెలలోపు సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొని వస్తామని, నాగార్జున సాగర్ నిండకపోయినా గోదావరి నీటితో వేంసూరు మండల చెరువులు నింపు తామని అన్నారు. వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందేలా సీతారామ ఎత్తిపోతల పథకం నీటి సరఫరా చేసేందుకు పెండింగ్ పనులకు సవరించిన అంచనాలను సీఎం ఆమోదించారని అన్నారు.జాతీయ రహదారుల, ఆయిల్ పామ్ పంటల వృద్ధి ఖమ్మం జిల్లాను చూసి ఇతర జిల్లాలు నేర్చుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి 33 నిమిషాలలో సత్తుపల్లికి వచ్చేలా కల్లూరు, వేంసూరు జాతీయ రహదారి ఎగ్జిట్ ఏర్పాటు చేశామని, ఆగస్టు 15 నాటికి ఈ పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ రైతుల ఖాతాలలో 33 వేల కోట్లను సీఎం రేవంత్ రెడ్డి జమ చేశారని అన్నారు. రైతు భరోసా భవిష్యత్తులో ఇచ్చిన హామీ మేరకు చేస్తామని అన్నారు. పంటల భీమా పథకం త్వరలోనే ప్రభుత్వం ప్రారంభిస్తుందని, ఎటువంటి కారణాలతో పంట నష్టపోయినా పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు గిట్టుబాటు ధర 21 వేలు దాటే విధంగా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. హార్టికల్చర్ వ్యవసాయ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం ఎక్కువ ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభమైందని, రాబోయే 10 సంవత్సరాలలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు కరువు, వరదలతో ఇబ్బందులు లేవని, 3 సంవత్సరాలలో పంట వచ్చే మొక్కలు అందిస్తున్నామని, రైతులు ఆలోచించి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, పంట సాగు పెరిగే కొద్దీ అవసరమైన ఫ్యాక్టరీలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో రైతులకు మంచి రేటు లభిస్తుందని, గతంలో కూడా ఈ ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం కాకుండా కాపాడామని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు సైతం కనీస మద్దతు ధర ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, రైతులకు లాభం జరగాలనే ఉద్దేశంతో ఆయిల్ పామ్ పంటను మంత్రి తుమ్మల ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేంసూరు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని, కల్లూరుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసే ఫ్యాక్టరీ వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతుందని, నేరుగా 100 నుంచి 200 మంది యువతకు ఉపాధి లభిస్తుందని, పరోక్షంగా వేలాది రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం అనేక రకాల సబ్సిడి అందిస్తుందని, 4 సంవత్సరాల కాలంలో దాదాపు 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం చెల్లిస్తుందని, తక్కువ నీటితో పంట ˇండుతుందని, ఎకరం పంటతో లక్షల రూపాయలు సంపాదించవచ్చని, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర్ పంటల సాగు చేయవచ్చని, రైతులంతా ఆలోచించి లాభసాటి ఆయిల్ పామ్ వైపు దృష్టి సారించాలని అన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద యాతాలకుంట టన్నెల్ పనులు వేగవంతం చేయడంలో మంత్రి తుమ్మల కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గర మనకు ఉపయోగపడేలా 2 ఎగ్జిట్ లు ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గపాడులో ఫుడ్ పార్క్ నిర్మాణం పూర్తి చేశామని, త్వరలోనే అక్కడ కంపెనీల ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని అన్నారు.

టి.జి.ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా మాట్లాడుతూ,ఉగాది పర్వదినం సందర్భంగా 4వ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. గంటకు 15 నుంచి 60 మెట్రిక్ టన్నుల గెలల క్రషింగ్ సామర్థ్యంతో 102 కోట్ల రూపాయల అంచనాతో అధునాతన ఆయిల్ పామ్ కర్మాగారం ఏర్పాటుకై ప్రణాళికలు రూపొందించామని, ఈ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటికే 30 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని, సంవత్సరానికి 60 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ దిగుబడి వస్తుందని, ఇది భవిష్యత్తు రోజుల్లో లక్షా 50 వేల మెట్రిక్ టన్నులకు చేరుతుందని అన్నారు. అత్యున్నత టెక్నాలజీతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల మంచి దిగుబడి సాధ్యం అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 65 వేల మంది రైతులను ఒప్పించి 2 లక్షల 50 వేల ఎకరాల సాగు ఆయిల్ పామ్ క్రింద తీసుకుని వచ్చామని అన్నారు. ప్రతి రైతుకు పొలం దగ్గర నుంచే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కంపెనీలు పంట కొనుగోలు చేసేందుకు చట్టబద్ధత కల్పించామని, 3 రోజులలో డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన శాఖల అధికారులు, తెలంగాణ, ఆంధ్రా ఆయిల్ పామ్ అధ్యక్షులు, ప్యాక్స్ డైరెక్టర్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జిని, క్యాంపస్ భూములను లాక్కోవడాన్ని ఖండిస్తున్నాయి

**-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో విద్యార్థులను అరెస్టు చేయడం దౌర్జన్యం.**
**-పీ.డీ.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్.**

అక్షర విజేత ఖమ్మం:ఃు

ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుంది. ఇది ముమ్మాటికి అప్ప ప్రజాస్వామికమైన చర్య. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుంది. దీన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ. తీవ్రంగా ఖండిస్తుంది ఈ చర్య వల్ల భవిష్యత్ లో క్యాంపస్ లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీని ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో పోలీసుల సహకారంతో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబి లను తీసుకొచ్చి క్యాంపస్ కి సంబంధం లేని పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా ఆదివారం విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారి క్యాంపస్ భూముల సంరక్షణకై శాంతియుతంగా జెసిబి లను అడ్డుకుంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీచార్జిని ప్రయోగించారు ,హాస్టల్ గదిల్లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థినీ,విద్యార్థులతో దుర్భాషలాడుతూ అత్యంత పాషవికంగా నెట్టుకుంటూ భయానక వాతావరణన్ని సృష్టించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులందరినీ తక్షణమే విడుదల చేయాలని పీ.డీ.ఎస్.యూ ఖమ్మం జిల్లా



కమిటీ డిమాండ్ చేస్తుంది. తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా మరియు యూనివర్సిటీలో మొహరించిన పోలీసు బలగాలను వెనక్కి పంపాలని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములను వెంటనే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి విద్యార్థులకు ఇవ్వాలని, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.

## తుపాకుల ఎలగొండ స్వామిని పరామర్శించిన తుమ్మలు



అక్షర విజేత ఖమ్మం:

ముస్తఫా నగర్ 18,వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీజిల్లానాయకులు, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి ఇటీవల ప్రమాదానికి గురైన కాలుకు ప్యాచర్ అయిన విషయం తెలుసుకొని వారిని వారి స్వగృహం లో పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ముఖ్య నాయకులు.

## ఇంటూరి రామారావు దశ దిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ.



అక్షర విజేత కూసుమంచి

కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఇంటూరి శేఖర్ బాబాయ్ ఇంటూరి రామారావు ఫోటోకు నివాళులర్పించి దశ దిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజవర్గ స్థాయి మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ దశదినకర్మ

**-కార్యక్రమంలోపాల్గొన్నమల్లిబాబుయాదవ్,చిలకల వెంకట నరసయ్యు**



అక్షర విజేత ఖమ్మం రూరల్:

ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, కీర్తిశేషులు, మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్, పల్లెబోయిన చంద్రం మాతృమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిద%శీ%పాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రం ను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం మాతృమూర్తి చనిపోవడం చాలా తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వరరావు,కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు,వాకదాని కోటేశ్వరరావు మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకనబోయిన బోయిన సంగయ్య, పల్లెబోయిన చంద్రం తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ పండగ రోజు విషాదం.

**-ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కొడుకు మృతి.**



ఆళ్లపాడు గ్రామంలో విషాదం.

అక్షర విజేత బోనకల్ : సంతోషంగా గడపవలసిన పండగ రోజు వారి కుటుంబంలో విషాదం నెలకొంది. మతిస్థిమితం లేని చెరువులో దిగిన తండ్రిని కాపాడబోయి తండ్రితో పాటు కొడుకు కూడా మృత్యు ఒడిలోకి చేరిన సంఘటన మండల పరిధిలోని ఆళ్ల పాడు గ్రామంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆళ్లపాడు గ్రామానికి చెందిన పఠాన్ యూసుఫ్ ఖాన్ (70) గత కొన్నిరోజులుగా మతస్థిమితం సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నాడు.ఇదే. క్రమంలో సోమవారం సాయంత్రం తమ ఇంటికి దగ్గరలో ఉన్న చెరువులోకి దిగి మునిగిపోతున్న తన తండ్రి యూసుఫ్ ఖాన్ కాపాడటం కోసం కుమారుడు పఠాన్ కరీముల్లా (45) కూడా చెరువు లో దిగడం తో ఈత రాకపోవడం తో చెరువు లో మునిగి తండ్రి కొడుకు ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడం తో కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. జరిగిన సంఘటన తో పలువురు గ్రామస్థులు విచారం వ్యక్తం చేసారు.

# ఘనంగా రంజాన్ పండుగ జరుపుకున్న ముస్లిం సోదరులు



**అక్షర విజేత నర్సింహులపేట**

మండలంలోని వివిధ గ్రామాల లోని ముస్లిం సోదరులు, నెల రోజులు ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి, నెలవంక కనిపించిన మరుసటి రోజు ఉపవాస దీక్షలు విడిచి ఉదయం మసీదులకు వెళ్లి నమాజ్ చేసి మండల కేంద్రంలోనిఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నమాజ్ చేసి, బీదవారికి దానధర్మాలు చేశారు, ముస్లింలు, ముస్లింయేతరులు అలాయి బలాయ్ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, రంజాన్ ప్రత్యేకత ఇస్లాం మతంలో ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్, అనే ఈ పంచ సూత్రాలు ఇస్లాం మతానికి మూల స్తంభాలాంటివి, ఈ సూత్రాలు పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారు, ఇంతటి గొప్ప సూత్రాలకు పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ఆవిష్కృతమైన రోజున నిర్వహించుకునే పండుగనే రంజాన్ అని ముస్లిం మత పెద్దలు తెలిపారు, ప్రతి ముస్లిం కుటుంబీకులు షీర్ ఖుర్మా అనే మధురమైన సేమియా పాయసాన్ని బంధువులకు, మిత్రులకు పంచి రంజాన్ ను ఘనంగా నిర్వహించుకున్నారు.



## తక్కెళ్ళపాడు లో సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన





**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ భాషసాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీ బూసిపల్లి జగన్మోహన్ రెడ్డి కళా పీఠం ఆధ్వర్యంలో గొప్ప పౌరాణిక పద్య నాటకాలనుప్రదర్శించారు. చింతామణి నాటకం నుండి లవ్ సీను, సత్య హరిశ్చంద్ర లోఅడవి సీన్ నుండి చివర ఘట్టం వరకు ప్రదర్శించారు. నాటకాలను ఆద్యంతం ప్రేక్షక దేవుళ్ళు ఆదరించారు. చింతామణిలో భవానిగా బూస్పల్లి బూసి రెడ్డి చింతామణి అడపా ప్రభావతి, తమదైన శైలిలో నటనను ప్రదర్శించారు. అనంతరం సత్యహరిచంద్ర నాటకంలోని ఒకటవ హరిశ్చంద్రుడుగా పంబ కోటేశ్వరరావు,వారణాసి బి బూసిరెడ్డి వెంకటాపురం, కాట సీను తెనాలి శివశంకర్ ముర్సుమల్లి,చంద్రమతి కే నాగలక్ష్మి మచిలీపట్నం, నక్షత్రకుడు ఎన్ శివశంకర్ ,కాల కౌశికుడు జి సాల్మన్ రాజు, శిష్యుడు దేవరాజు గణపవరం,వీర బహుడు డాక్టర్,యాక్టర్, అక్షర విజేత రిపోర్టర్(హనుమ అవార్డు గ్రహీత) వేల్పుల.మోహంతు బాబు ఎర్రుపాలెం నటీనట వర్గం తమ ఉత్తమ కళను ప్రదర్శించి ఆహుతులను మెప్పించారు. కార్యక్రమానికి గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ నాటక ప్రదర్శన గావింపబడినది

## ఖురాన్ మార్గం మానవ జీవితానికి ఆదర్శం

### -ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

ముస్లిం సోదరులు సుమారు నెలరోజులపాటు ఉపవాస దినాలు ఆచరించి వారి ఆచారం ప్రకారం నెలవంక కనిపించిన రోజున రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు ఉదయాన్నే ఈద్గా దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం రంజాన్ పండుగను బంధుమిత్రులతో జరుపుకున్నారు మండల పరిధిలోని జింకలగూడెం కొక్కిరేణి పిండిప్రోలు తిరుమలాయపాలెం సుబ్లేడు హైదర్ సాయి పేట పాతర్లపాడు బీరోలు దమ్మాయిగూడెం పైనంపల్లి సోలిపురం కాకరవాయి పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్నారు. జింకలగూడెంలోని ఈద్గా దగ్గర ముస్లిం మతపెద్ద మొయిల్ సాబ్ మౌలానా పవిత్ర కురాన్ ను బోధించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ చెప్పుకొని సంతోష్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు డీలర్ సయ్యద్ మదర్ సాహెబ్, గ్రేటర్ హైదరాబాద్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం ప్రజలకు ఎంతో పవిత్రమైన పండుగని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటామని కుటుంబమంతా ప్రజలంతా క్షేమంగా ఉండాలని కురాన్ బోధించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటారని ఆయన తెలిపారు. ఖురాన్ తత్వం సాటి మనిషికి సహాయం ఆపదలో ఉన్న వ్యక్తికి తోడ్పాటు ఏ ఒక్క ప్రాణికి హాని చేయకుండా జీవితాన్ని ఖురాన్ మార్గం ఆచరించడం ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలని ముస్లిం ప్రజలతోపాటు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సిపిఎం నాయకులు షేక్ ఇమామ్, షేక్ మోహిన్, సయ్యద్ మల్సూర్, ఎండి సైదా, సయ్యద్ కరీం, షేక్ కరీం, షేక్ నజీర్, యాసిన్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు.





# కాచవరం గ్రామస్తులతో ముచ్చటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**-ఉగాది పండుగ నాడు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**-ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నామని హర్షం వ్యక్తం చేసిన కాచవరం గ్రామస్తులు**

**అక్షర విజేత ఎర్రుపాలెం :**

"మీ అందరి ఇండ్లకు జీరో బిల్లులు వస్తున్నాయా...? పెద్దయ్య నీకు రైతు భరోసా డబ్బులు పడ్డాయా..? అమ్మ మీకు వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు వస్తున్నాయా? అంటూ ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరుతెన్నుల గురించి" రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని శనివారం సాయంత్రం కాచవరం గ్రామంలోని ఓం శ్రీ పార్వతి సమేత అమృత లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో ముచ్చటించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీల లో భాగంగా 2024 మార్చి నుంచి గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నది. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుతున్న గృహ వినియోగదారులకు జీరో బిల్ వస్తున్నది. వీరికి సంబంధించిన డబ్బులను ప్రతినెల ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నది. అయితే ఈ పథకం ద్వారా కాచవరం గ్రామంలో ఎంత మంది లబ్ధి పొందుతున్నారు? విద్యుత్తు సరఫరా ఎలా ఉంది? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని గ్రామస్తులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 200 వరకు కుటుంబాలు ఉన్నాయని, 90 శాతం మంది అనగా దాదాపు 180 కుటుంబాలు జీరో బిల్లు ద్వారా లబ్ధి పొందుతున్నామని, గత ప్రభుత్వంలో కంటే మన ప్రభుత్వం విద్యుత్తు సరఫరా చాలా నాణ్యతగా ఇస్తున్నదని రైతులు ఆనందంతో చెప్పారు. కాచవరం గ్రామానికి సంబంధించి జీరో బిల్లులు మరియు వ్యవసాయ కనెక్షన్లకు అందిస్తున్న ఉచిత కరెంటుకు సంబంధించిన విద్యుత్తు సబ్సిడీ డబ్బులను లబ్ధిదారుల పక్షాన 31 లక్ష రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని ఏఈ అనూష ఉపముఖ్యమంత్రి కి వివరించారు. అక్కడ ఉన్న రైతులను ఉద్దేశించి రైతు భరోసా డబ్బులు మీ బ్యాంకు ఖాతాల్లో పడ్డాయా అని అడుగగా నాలుగైదు ఎకరాలు ఉన్న రైతులు అందరికీ రైతు భరోసా డబ్బులు బ్యాంకు ఖాతాల్లో పడ్డాయని సమాధానం చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద వంటగ్యాసు సిలిండర్ ప్రభుత్వం 500 రూపాయలకే ఇస్తుందని, సబ్సిడీ డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో పడుతున్నయా అని మహిళలను ఆరా తీశారు. గ్రామంలో 90 మంది కుటుంబాలకు వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు వచ్చాయని మహిళలు చెప్పారు. పొదుపు సంఘం లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ డైరీ పథకంలో సబ్సిడీపై గేదెలను ఇస్తామని చెప్పారు. కాచవరం గ్రామంలో రేషన్ షాపు లేనందున లక్ష్మాపురం గ్రామానికి వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామంలోనే రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కొంతమంది మహిళలు తమకు ఇల్లు లేవని ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేయగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యిందని గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేనటువంటి వారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను పంపించాలని సూచించారు. "ఎండలకు పాణం బాగుండట్లేదు. నిన్ను చూస్తానో.. చూడనో అనుకున్నా. నెల రోజుల నుంచి నిన్ను చూడాలని ప్రాణం కొట్టుకుంటున్నది. సార్ వస్తే నా ఇంటికి తీసుకురమ్మని మన నాయకులకు చెప్పాను. పండుగ రోజున నన్ను చూడడానికి నా ఇంటికి వచ్చి పలకరించినవ్. నాకు చాలా ఆనందంగా ఉంది అంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆలింగనం చేసుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కేఎస్ నర్సమ్మ భావోద్వేగానికి గురైంది. నరసమ్మ గారు ఎలా ఉన్నారు? బాగున్నావా? ఆరోగ్యం ఎట్లా ఉంది అంటూ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి గురించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడిగి తెలుసుకున్నారు. ఉగాది పండుగ నాడు కాచవరం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు మహిళలు మంగళహారతులు పట్టారు.

# ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.





**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ పట్టణ పరిధిలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు.. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.. ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు..ముస్లిం మైనార్టీలు తన జీవితాన్ని సౌధాన్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాదరమే ఉపవాస వ్రతమని ఎమ్మెల్యే అన్నారు.మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వద్య దేవేందర్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, మాజీ ఛైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లానర్సింహారెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్, ఉపాధ్యక్షులు ఖదీర్, యండి సబీర్, ఎలియజ్ బాబా, ఎస్.కె బురాణోద్దీన్,మాజీ ఎంపీపీలు



జాని యాదవ్, ఏడ్పుల గోవింద్ యాదవ్,బిక్కు నాయక్,సీనియర్ నాయకులు తిపర్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,మాజీ కౌన్సిలర్లు భూదేవి సైదులు, రైస్,తౌఫీక్,యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు





**-జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తినందుకు ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ**

**-జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇప్పించి రాయితీ లభించేలాగా కేంద్రంతో సంప్రదింపులు కొనసాగించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కోరిన టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ**

అక్షర విజేత ఖమ్మం:

గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు









**-మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎంపీ నామ.**

అక్షర విజేత ఖమ్మం:

సోమవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మండలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొతారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి, బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, వంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్ రెడ్డి కోటూరి మోహన్ యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, నాయకులు మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు, గాదే సురేష్ , వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మందడపు ఆశోక్ కుమార్, లగడపాటి శ్రీను, కర్నాటి సీతారాములు, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, దుగ్గిదేవర యుదిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భక్తి శ్రద్దలతో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు.

**- సామూహిక ప్రార్ధనలు జరుపుకున్న ముస్లిం సోదరులు.**

అక్షర విజేత బోనకల్:

ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల కఠిన ఉపవాస దీక్షలు అనంతరం నెలవంక దర్శనంతో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకున్నారు. పండగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులందరూ ఈద్గాల వద్ద సామూహిక ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత గురువు లు ఇచ్చే సందేశాన్ని శ్రద్ధతో ఆలకించారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వారి బంధుమిత్రులను ఇళ్ళకు పిలిచి ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్ ను ఇచ్చి వారి ఆనందాన్ని వ్యక్తం చేసారు.



# గరుడ స్వామివారి ధ్వజారోహణ



అక్షర విజేత ఎర్రుపాలెం:

వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం పుణ్యక్షేత్రంలోని సకల దేవతలను,ముక్కోటి దేవతల బ్రహ్మోత్సవాలను భక్తులు తలకించేందుకు ఆహ్వానిస్తూ సోమవారం స్వామివారి వాహన రూపుడైన గరుడ స్వామి వారిని ప్రత్యేక పూజలు సల్పీ ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ ప్రాతఃకాలఅర్చనలు సహస్రనామా అర్చనలు,గోపూజ మరియు స్వామివారి పాదములకు పంచామృత అభిషేకం వంటి వైదిక క్రియలతో పాటు బలిహరణ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ సమయంలో గరుడస్వామివారికి నివేదించిన గరుడ ముద్ద ప్రసాదమును సంతానం కోరుకునే భక్తులకు చేశారు. ఉత్సవాలను తిలకించిన భక్తులు ఆనందపరోషులై భక్తి ప్రభత్తులతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటల నుంచి 5:30 నిమిషాలకు గజవాహనంపై స్వామివారు ఉభయ దేవరులై అలివేలుమంగా పద్మావతి సమేతుడై గిరి ప్రదక్షణ గావించారు .కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకురాలు కె విజయ కుమారి,గరుడాలయ నిర్మాణదాత మూల్పూర్ శ్రీనివాసరావు, ప్రధానా అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ ,అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ వేద పండితులు, అర్చకులు ,సిబ్బంది, గ్రామస్తులు భక్తులు స్వామి వారి గిరి ప్రదర్శనలో స్థానిక జమలాపురం శ్రీ వేంకటేశ్వర కోలాట బృందం ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది

# రంజాన్ శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని ఈద్గాలో పవిత్ర రంజాన్ మాసం ముగింపు ఈదుల్ సితార నమాజ్ పూర్తి చేసుకున్న ముస్లిం సోదరులకు సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి సహనానికి ప్రతీకగ ఉండే రంజాన్ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని దివ్య ఖురాన్ అవతరించిన మాసంగా చెప్పుకుంటారన్నారు. వీరితో మాజీ కౌన్సిలర్లు తదితరులున్నారు.



# రవీంద్ర భారతిలో ములుగు వాసి డా.శ్యామల్ నాయక్ కు ఘన సత్కారం.

**-రాష్ట్రంలో 33 జిల్లాల కళాకారులకు సత్కారం.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:




తెలుగు విశ్వా వసునామ నూతన సంవత్సరాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం భాషా సాంస్కృతిక శాఖ, దేవాలయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసునామ ఉగాది పురస్కార అవార్డు వేడుకలను హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, మ్యూజిక్ డైరెక్టర్ గంటాడి కృష్ణ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సి ఎస్ శాంత కుమారి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా వేద పండితులు పారాయణం చేస్తుండగా ములుగు జిల్లాకు చెందిన రంగస్థల కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్ ప్రార్థన గీతాలు, భగవద్గీతను ఆలపించారు.అనంతరం ఆయనకు 2025 ఉగాది పుష్కరాల అవార్డును హరికృష్ణ అందించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆయనతోపాటు 32 జిల్లాల కళాకారులను సన్మానించారు. కాగా శ్యామల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల కళాకారులను సత్కరించడంలోను ములుగు జిల్లాలో తన పేరు ఉండడం సంతోషకరమని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా వాసి పెట్టెం మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

## కాసిందేవిపేట గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు.

**-ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు.**





అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు మండలంలోని, కాసిందేవిపేట గ్రామంలోని ముస్లిం సోదరులు, నెల రోజులు ఎంతో నియమ, నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి, నెలవంక కనిపించిన మరుసటి రోజు ఉపవాస దీక్షలు విడిచి, ఉదయం మసీదులకు వెళ్లి నమాజ్ చేసి గ్రామంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నమాజ్ చేసి, బీదవారికి దాన ధర్మాలు చేశారు, ముస్లింలు, ముస్లిం యేతరులు అలాయి, బలాయ్ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు, రంజాన్ ప్రత్యేకత ఇస్లాం మతంలో ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్, అనే ఈ పంచ సూత్రాలు ఇస్లాం మతానికి మూల స్తంభాలాంటివి, ఈ సూత్రాలు పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారు, ఇంతటి గొప్ప సూత్రాలకు పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ఆవిష్కృతమైన రోజున నిర్వహించుకునే పండుగనే రంజాన్ అని ముస్లిం మత పెద్దలు తెలిపారు, ప్రతి ముస్లిం కుటుంబీకులు షీర్ ఖుర్మా అనే మధురమైన సేమియా పాయసాన్ని బంధువులకు, మిత్రులకు పంచి రంజాన్ పండుగను పిల్లలు, పెద్దలు ఘనంగా నిర్వహించు కున్నారు.

## ఈద్-ఉల్-ఫితర్ వేడుకల్లో పాల్గొన్న బషీర్ ఖురేషి మహమ్మద్ అహ్మద్ అలీ ఖాన్







**-కృష్ణారెడ్డి పెట్ మైనారిటీ సోదరులు**

అక్షర విజేత పటాన్చెరు

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం కృష్ణారెడ్డి పెట్ వార్డు కార్యాలయం పరిధిలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థనల్లో తాజా మాజీ కో ఆప్షన్ మెంబర్ బషీర్ ఖురేషి పాల్గొన్నారు.ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీంలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్? మాసంలో నిబద్ధతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ సేవలు అందించిన ముస్లిం సోదరులకు, గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు.నెల రోజులు దీక్ష చేసిన వాళ్లకు అల్లాహ్? ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాని తెలిపారు. అల్లాహ్? ఆశీస్సులతో కృష్ణారెడ్డి పెట్ గ్రామం మతసామరస్యాన్ని కాపాడే దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు.గంగా జమున తైజీబ్ తమ గ్రామంలో చూడవచ్చని సంతోషం వ్యక్తం చేశారు.కుల మతాలకు అతీతంగా అందరు సోదర భావంతో ప్రతి ఏటా రంజాన్ పండగ కృష్ణ రెడ్డి పెట్ గ్రామంలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మదీయ మస్జిద్ ఇమామ్ గౌస్, మస్జిద్ ఉమర్ ఫారూఖ్ ఇమామ్ రియాజ్, ఇమామ్ అంజార్ మహమ్మద్ అహ్మద్ అలీ ఖాన్ ఖమర్ ఖురేషి, మొహమ్మద్ అంజద్ ఖాన్, మొహమ్మద్ అహ్మద్ అలీ ఖాన్, సలీం ఖురేషి, మొహమ్మద్ షరీఫ్, షేక్ సలీం మహమ్మద్ యూసుఫ్ మహమ్మద్ సంధాని గ్రామస్తులు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గుగులోతు స్వరూప




అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యాలయం నుండి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ చేతుల మీదుగా గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గుగులోతు స్వరూపను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గూగులోతు స్వరూప మాట్లాడుతూ, చిన్ననాటి నుండి సేవా రంగ కార్యక్రమాలు చేస్తూ భారతీయ జనతా పార్టీలో గత రెండు సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీలో చేరి మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో తన వంతుగా భారతీయ జనతా పార్టీకి పనిచేస్తూ ఉన్నానని అన్నారు. తన యొక్క బాధ్యతను గుర్తించి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మరియు ములుగు జిల్లా అధ్యక్షులు గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని అన్నారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించినందుకు నా యొక్క బాధ్యతను పార్టీకి ఎల్లవేళలా పనిచేస్తానని అన్నారు. నాకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నా యొక్క ఎన్నిక కు సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి, మహబూబాద్ పార్లమెంట్ నాయకులందరికీ ప్రతి ఒక్కరికి పేరు, పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలోములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమంతుల రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం నిర్మాణానికి అందరు సహకరించాలి

**-మహోన్నతమైన సీతారాముల జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శం**

**-దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మడికంటి భూషయ్య**



అక్షర విజేత తిరుమలాయపాలెం

మహోన్నతమైన చరిత్ర కలిగిన సీతారాముల దేవాలయాన్ని నిర్మించి జీవితాన్ని సార్థకృతం చేసుకుంటానని పిండిప్రోలు గ్రామానికి చెందిన రామ భక్తుడు మడికంటి భూషయ్య అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ సమీపంలోని తిరుపతమ్మ తల్లి దేవాలయం వద్ద ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి రాముల వారి పాదాల వద్ద సీతారాముల దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 2న దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణం ప్రారంభించగా మార్చి 31న పిండిప్రోలు గ్రామానికి చెందిన పరికిపల్లి రామకృష్ణ దాత సహకారంతో సుమారు 30 వేల రూపాయల ఖరీదు చేసే రాతి ద్వారం దర్వాజా ఏర్పాటు వేద పండితులు గుంటోజు ప్రకాశ చారి ప్రత్యేక పూజలు మధ్య దర్వాజా ఎత్తినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మడికంటి భూషయ్య మాట్లాడుతూ సీతారాముల దేవాలయాన్ని నిర్మించి చుట్టుపక్కల ప్రాంతాల గ్రామాల ప్రజలకు నిత్యం ప్రజలకు అర్చకులు అందుబాటులో ఉండి సీతారాముల్ని దర్శించుకొని పునీతులు అవుతారని దేవాలయ నిర్మాణంతో నా జీవితం సార్థకతమవుతుందని రాములవారికి సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు నాకు కల్పించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. పిండిప్రోలు గ్రామ ప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కొత్తగా వివాహం చేసుకునే జంటలకు రాములవారి దీవెనలు కలుగుతాయని సీతారాముల దీవెనలు ఉంటే ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిరిసంపదలు కలుగుతాయని గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు పూర్తి అయ్యేవరకు కంకణ బదులై సహకరించాలని ఆయన కోరారు. సీతారాముల దేవాలయ నిర్మాణ రాతి దర్వాజను అందించిన పరికపల్లి రామకృష్ణ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పిండిప్రోలు గ్రామానికి చెందిన గౌతమి విద్యాసంస్థల చైర్మన్ కంపాటి బాబురావు ప్రమీల దంపతులు ధ్వజస్తంభ ఏర్పాటుకు సొంత ఖర్చులతో సహకరిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించే కమిటీ సభ్యులు పిండిప్రోలు గ్రామానికి చెందిన చామకూరి రమేష్, మడి కంటి శంకర్ మీగడ హరీష్, పూజల సహదేవ్, రామనబోయిన రవి, చామకూరి అంజయ్య, గోకినపల్లి వెంకన్న, బండి వెంకన్న, మీగడ సురేష్, పరికపల్లి సురేష్, పగిడిపల్లి సునీల్ ( జెసిబి )మీగడ హరీష్, మీగడ కార్తీక్, తదితరులు సహకరించారు.

## పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి వరం

**-జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్**



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేని పల్లి గ్రామంలో జిల్లా ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి సీఎం సహాయనిది ఒక వరం లాంటిదని అన్నారు. గ్రామంలోని దేశముని సత్యనారాయణ కు 33,500రాములమ్మకు 19,000 రూ"ల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పేద మధ్యతరగతి ప్రజలు అనుకోకుండా అనారోగ్యానికి పాలైనప్పుడు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవచ్చని వారి ఖర్చులను భరించడానికి సీఎం సహాయనిధి ఎప్పుడైనా ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, మీసాల కురుమయ్య, గువ్వల నాగరాజు, రామన్ గౌడ్, టైలర్ రాముడు, జంగ శ్రీను, ఉదుత రాముడు, వెంకట్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ బోనాల పండుగ ఉగాది ఉత్సవాలు మరియు రంజాన్ వేడుకలలో పాల్గొన్న రాయల







అక్షర విజేత ముదిగొండ:

మధిర నియోజకవర్గం, ముదిగొండ మండలం, మల్లన్నపాలెం గ్రామంలో మాజీ గ్రామ ఉపసర్పంచ్ %ఢ% మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రహీంతుల్లా ఇంటి వద్ద రంజాన్ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని వారు ఇచ్చిన విందును ఆరగించారు..ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ఉగాది పండుగ సందర్భంగా గ్రామస్తులు అందరు కలిసి చేసే ముత్యాలమ్మ బోనాల పండుగ ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సగినేనిపల్లి గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు పాల్గొన్న ముస్లిం సోదరులు

అక్షర విజేత వీపనగండ్ల:




వీపనగండ్ల మండలం సగినేనిపల్లి గ్రామంలో మసీదు ఈద్గల్ దగ్గర రంజాన్ సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఒకరికి ఒకరు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు ముస్లిం మైనార్టీ మత పెద్దలు,మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు ముస్లిం మైనార్టీ పెద్దలు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాసీం, షాల్మియా, మైనో దిన్, మత పెద్దలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ, ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవాకేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలోమాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారీ,రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 92 వేల 492 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14లోగా మండల, మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి, ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులు, శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందుటకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పని చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని



పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2న మంజురీ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్ లైన్ దరఖాస్తులను స్వీకరించడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్ లైన్ లో అనుమతించవద్దని, ఇది వరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తుల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతోపాటు, డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు. ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని, ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డి.ఆర్.డి.ఏ పిడి శ్రీలత, బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు కేశురాం, సంధ్యా రాణి, పద్మావతి, రాజేశ్వరి దేవి, నవీన్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని రక్షించుకుందాం

## -శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్ర నాయక్

**అక్షర విజేత నర్సింహులపేట**

దేశ సమగ్రత కోసం లౌకిక భారతాన్ని నిర్మించాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మంటపం లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ దేశంలోని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమం చేయవలసిన అవసరం ఉంది అని తెలిపారు.

75 ఏళ్ల దేశ రాజ్యాంగానికి నష్టం కలిగించే అనేక అంశాలు బీజేపీ ప్రవేశ పెడుతుందని అన్నారు. రాజ్యాంగ హక్కులను ధ్వంసం చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తులు చూస్తున్నాయని, దీని నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. మత తత్వ రాజ్యాంగాన్ని తేవాలని బీజేపీ చూస్తుందని ఆరోపించారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. రైతులను నాశనం చేసేందుకు నల్ల చట్టాలను ఏర్పాటు చేస్తుందని, వాటికోసం ఇప్పుడు కేంద్రంలో జీఎస్టీ కౌన్సిలింగ్ పేరుతో ఒక కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. బొగ్గు గనులు, విద్యుత్ రంగాలను అదానికి దోచి పెడుతున్నారని, దాంతో సిరియా లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితి ఇక్కడ ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలతో దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తుందని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో గెలవడం కోసమే జమిలి ఎన్నికల డ్రామా ను బీజేపీ ముందుకు తీసుకొచ్చిందన్నారు. దళితులు, మైనార్టీల మీద కక్ష తీర్చుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



రేఖ అనిల్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, జిల్లా నాయకులు తోట సురేష్, నేలకుర్తి చంద్రారెడ్డి,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వెంకన్న దాసురు నాయక్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ అనిల్ ఆవిలయ్య మల్లయ్య శ్రీనివాస్ మధుకర్ రెడ్డి రమేష్ దోమల యాదగిరి,వీరన్న సీనియర్ నాయకులు అలువాల శ్రీనివాస్, గౌనియాదగిరి, ముఖేష్ కాస యాకన్నా, నేలకుర్తి అశోక్ రెడ్డి, ఉపేందర్, రాజు,వీరన్న, అనిల్,మల్లయ్య, రాజేష్ , దేవిలాల్,రవి,కిరణ్ కుమార్, రామన్న,లింగన్న,వెంకన్న, రాజేందర్,రవి, దూరు యాకన్న, ఎర్ర రవి, పెదమాముల యాకయ్య,వెంకన్న, ధనుంజయ,వీరు,ప్రభాకర్,సురేష్, గోపి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు..

# అత్యంత ఘనంగా ములుగు రామాలయంలో ఉగాది కవి సమ్మేళనం



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

జాతీయ సాహిత్య పరిషత్, ములుగు జిల్లా రామప్ప సాహితీ సమితి ములుగులో సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం అత్యంత వైభవోపేతంగా స్థానిక రామాలయం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. కొండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులు గా సముద్రాల శ్రీనివాసాచారి, సలహాదారులు దుర్గం సూరయ్య,రామప్ప సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి హమీద్ హాజరయ్యారు. కొండ్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, పరదేశుల ఆంగ్ల సంవత్సర వ్యామోహాన్ని విడనాడి మన ఈ కొత్త సంవత్సరం ఉగాది పండుగ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా ప్రకృతిలో మార్పు, షడ్రుచుల సమ్మేళనంతో కష్టం, సుఖం, బాధ, ఆనందం, సంతోషాలు అన్ని కలగలిపిన మన భారతీయ సంస్కృతి చాలా గొప్పది అన్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ, మనం తెలుగు వారము కొత్త సంవత్సరం నూతన సంవత్సరం ఉగాది పండుగ ఈ విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా అందరు సుఖసంతోషాలతో అష్టయిశ్వర్యాలతో చల్లగా




ఉండాలి అని ఆశీర్వదిస్తూ, పంచాంగ శ్రవణమ్ వివరించి, అందరు మన దేశ సంస్కృతి ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు పండితులు తమ తమ కవిత్వాలను చదివి వినిపించారు. అందరూ కూడా నూతన సంవత్సరం ఉగాది పండుగ యొక్క విశిష్టత సంస్కృతి సాంప్రదాయాలను విశ్లేషించి చదివారు. కార్యక్రమం లో అనంతరం శ్రీ చక్రవర్తుల కేశవాచారి ( దాతలుగా) వారి అమ్మగారైన సుశీలమ్మ గారి జ్ఞాపకార్థం కవులను శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు.కవి సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కార్యక్రమం నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎస్.ఎస్. భూపాలపల్లి, ములుగు జిల్లా సహ కార్య వాహ ముక్కు సుబ్బారెడ్డి , మహర్షి విద్యా సంస్థ ల కరెస్పాండంట్ పిచ్చిరెడ్డి , ప్రముఖ కవులు బైకని రాజు, కొత్తపల్లి పోషన్న, వేములపల్లి కుమారస్వామి,ముడుంబై ప్రవీణ్,చల్లగురుగుల రాజు వర్ధన్ , చుంచు రమేష్ సూరం అనిల్, లెనిన్, పోతు రాజశేఖర్, ములుగు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత పెబ్బేర్**

పెబ్బేరుముస్లింల పవిత్ర రంజాన్ నెల రోజులుగా వారు ఉపవాసాలు ఉండి నేడు పండుగగా జరుపుకుంటున్న రంజాన్ ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ నాయకులుశు భాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీలో ఈద్గ దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం,వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తమ కుటుంబాలు అన్ని విధాలుగా బాగుండాలని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కారు పాకులవెంకట్ రాములు. మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్,రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్, రాములు యాదవ్,వినయ్, జగదీశ్వర్ రెడ్డి, నరసింహ ఆశన్న, సునీల్ కుమార్, నరేందర్, మాజీ వార్డ్ నెంబర్.శివసాయి, అంజి డైరెక్టర్, రాములు, రణధీర్ రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ మోతి రాములు, తదితరులు పాల్గొన్నారు

# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ తో జీవితాలను నాశనం చేసుకోవద్దు ఎస్సై కే.రాణి




**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్సై కే.రాణి విలేకరుల సమావేశం నిర్వహించి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. అదేవిధంగా క్రికెట్ బెట్టింగ్ వలన కుటుంబాన్ని బలి కోరుతుంది. సులభంగా డబ్బు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ లో పాల్గొని నష్టపోవద్దని తెలిపారు.బెట్టింగ్ల వలన ఎన్నో జీవితాలు నాశనమే కాక ఆర్థిక ఇబ్బందుల వలన ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని హెచ్చరించారు. కాబట్టి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో క్రికెట్ బెట్టింగ్ ను ప్రోత్సహించిన వారిని బెట్టింగ్లు ఆడించేవారు ఎవరైనా ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్ బ్రదర్స్ ఇచ్చిన తేనేటి విందులో పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ ప్రముఖులు



**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో రంజాన్ పండుగ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్ బ్రదర్స్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారు ఇచ్చిన తేనేటి విందు కు హాజరైన మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ్ రెడ్డి, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ పరశురామ్ ఘట్కేసర్ రైతు సహకార సంఘం బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, ఘట్కేసర్ రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి మాజీ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగ్ రావు, నాయకులు, దేవరకొండ పద్మా రాజా చారి, పల్లె విజయ్ గౌడ్, కృపా నిధి, బిజిలి సదానంద్, జేఏసీ సభ్యులు బచ్చు నగేష్ గుప్తా, కమలాకర్, డాక్టర్ జంగయ్య ములుగురం, నాయకులు భానుక నవీన్, శ్రీధర్ చారి, యూనివర్సల్ యూత్ సభ్యులు. ప్రెస్ మీడియా సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

